క్లుప్తంగా

అంకాలమ్మా.. చల్లంగా చూడమ్మా

పులివెందుల టౌన్ : తెలుగు సంవత్సరం ఉగాదిని పురస్కరించుకొని బుధవారం పార్న సందర్భంగా భక్తులు గ్రామదేవతలకు బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. నూతన సంవత్సరం అంతా కలసి రావాలని..ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండేలా చూడాలని వేడుకున్నారు. పట్టణంలోని శ్రీఅంకాలమ్మ ఆలయంతోపాటు నడివీధి పెద్దమ్మ, పోలేపల్లె పోలేరమ్మలకు నైవేద్యాలు సమర్పించారు.

కేంద్రబలగాలతో ఫ్లాగ్‌మార్చ్

కమలాపురం : త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని కమలాపురం ఎస్ఐ హృషికేశ్వర్ రెడ్డి తెలిపారు. జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు బుధవారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ ముగిసే వరకు అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

సమస్యల పరిష్కారానికి కృషి

కమలాపురం : కాంగ్రెస్–సీపీఐ– ఇండియా కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కమలాపురం సీపీఐ ఎమ్మెల్యే అభ్యర్థి గాలి చంద్ర తెలిపారు. తన స్వగ్రామమైన పొడదుర్తిలో ఆయన బుధవారం ఇంటింటి ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్ట సభలో తాను ప్రజాగళం వినిపించి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

ముందస్తు రంజాన్ వేడుకలు



చిన్నారులతో కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి

వేంపల్లి : స్థానిక శ్రీ చైతన్య ఉన్నత పాఠశాలలో ముందస్తు రంజాన్ వేడుకలు నిర్వహించినట్లు ఆ పాఠశాల కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి తెలిపారు. ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ 30 రోజులపాటు కఠోర ఉపవాస దీక్షలు చేసి ప్రత్యేక ప్రార్ధనలు చేస్తారన్నారు. రంజాన్ పండుగ రోజున ప్రతి ముస్లిం ధానధర్మాలు చేస్తారని వివరించారు. అనంతరం చిన్నారులు నృత్య ప్రదర్శనతో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్లు చేతన్‌రెడ్డి, చైతన్యరెడ్డి పాల్గొన్నారు.

ఉత్సాహంగా పార్వేట



కుందేలును వదులుతున్న యువకులు, పిల్లలు

లింగాల : లింగాల మండల కేంద్రంలో ఉగాది పండుగను పురష్కరించుకుని కుందేళ్ల పార్వేట ఉత్సాహంగా నిర్వహించారు. ప్రతీ ఏడాది ఉగాది పండుగ మరుసటిరోజు పార్వేట నిర్వహించడం ఆనవాయితీగా సాగుతోంది. ఉగాది పండుగ రోజున యువకులు అడవికి వెళ్లి వలలు వేసి కుందేళ్లను ప్రాణాలతో బంధించి తీసుకొస్తారు. ఎగువలింగాల రామాలయంలో కుందేళ్లను ఉంచి బుధవారం సాయంత్రం వాటిని దిగువలింగాల, ఎగువలింగాల ప్రజల మధ్యలో వదిలేస్తారు. వాటిని పట్టుకునేందుకు యువకులు పోటీపడతారు. కుందేళ్ల పారిపోకుండా పట్టుకుంటే ఆ ఏడాది వర్షాలు కురిసి పంటలు బాగా పండుతాయని ఇక్కడి ప్రజల నమ్మకం. కడప పార్లమెంటరీ కన్వీనర్ సారెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, యూత్ కన్వీనర్ మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఓటుహక్కు వినియోగంపై అవగాహన

చెన్నూరు : ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కమలాపురం నియోజకవర్గం నోడల్ అధికారి డీఎస్పీ ఎన్.సుధాకర్ తెలిపారు. చెన్నూరులో బుధవారం ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు.గొడవలకు దూరంగా ఉండాలని సూచించారు. ఏమైనా సమస్యలు ఉంటే హెడ్‌కానిస్టేబుల్స్, వీఆర్వోలకు తెలియాజేయాలని, వారు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారన్నారు. కార్యక్రమంలో సీఐ పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ పాలనకు కేరాఫ్ అడ్రస్ సీఎం జగన్

ఎర్రగుంట్ల : ఆదర్శ పాలనకు కేరాఫ్ అడ్రస్‌గా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలిచారని, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి రాష్ట్రంలో ఆయన ప్రవేశ పెట్టిన పథకాలే అందుకు నిదర్శనమని ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డి అన్నారు. బుధవారం ఎర్రగుంట్ల పట్టణంలోని 10,11,12,13,19 వార్డులలో జమ్మలమడుగు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డితో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 11 వార్డులో ఎంపీ నిధుల కింద నిర్మించిన డ్రైనేజీని పరిశీలించారు.అనంతరం ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న పథకాల గురించి వివరించారు. గతంలో ఏ ముఖ్యమంత్రి అమలు చేయని సంక్షేమ పథకాలు ప్రస్తుతం రాష్ట్రంలో అమలవుతున్నాయన్నారు. అర్హతే ప్రామాణికంగా అన్ని వర్గాలకు పథకాలను అందిస్తున్నట్లు చెప్పారు.



ఎర్రగుంట్ల: ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, మైనార్టీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ ఇస్మాయిల్



సీ కొత్తపల్లెలో ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథరెడ్డి, ఆర్టీసీ చైర్మన్ మల్లికార్జునరెడ్డి, రాజోలు వీరారెడ్డి

మసీదులో ఎంపీ ప్రార్థనలు

పట్టణంలోని దొండపాడు రస్తాలో ఉన్న మజీద్‌యే–హిదాయ మసీద్‌లో రంజాన్ పండుగను పురస్కరించుకొని ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ప్రార్థనలు చేశారు. అనంతరం 19వ వార్డులోని నడివూరులో ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు వారికి ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి, మున్సిపల్ చైర్మన్ హర్షవర్ధన్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు బాలయ్య, నియోజకవర్గ పరిశీలకులు సంబటూరు ప్రసాద్‌రెడ్డి. మైనార్టీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ ఇస్మాయిల్ పాల్గొన్నారు.

జగనన్నను మళ్లీ ఆశీర్వదించండి

వల్లూరు : రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు కుల మతాలు, పార్టీలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తూ అందరి మంచిని కోరే జగనన్నను మళ్లీ ఆశీర్వదించాలని కమలాపురం ఎమ్మెల్యే పీ రవీంద్రనాథరెడ్డి, ఆర్టీసీ చైర్మన్ అబ్బిరెడ్డి మల్లికార్జునరెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. వల్లూరు మండల పరిధిలోని ఆదినిమ్మాయపల్లె గ్రామ పంచాయతీలోని సీ కొత్తపల్లె, లింగాయపల్లె, ఇసుకపల్లె గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వ పరిశ్రమల సలహాదారు రాజోలు వీరారెడ్డితో కలిసి బుదవారం వారు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా మహిళలు వారికి హారతులిస్తూ స్వాగతం పలికారు. అనంతరం వారు ఇంటింటికీ తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి వైఎస్ఆర్‌సీపీ కడప పార్లమెంట్ అభ్యర్థి వైఎస్ అవినాష్ రెడ్డి, కమలాపురం అసెంబ్లీ అభ్యర్థి పీ రవీంద్రనాథరెడ్డిలను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.టీడీపీ అధికారంలోకి వస్తే గతంలో మాదిరిగా జన్మభూమి కమిటీలు పెత్తనం చెలాయిస్తాయని వివరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు గంగయ్య, సుబ్బరాయుడు, సర్పంచ్ శ్రీనివాసులు రెడ్డి, పార్టీ నేతలు అమర్ నాథరెడ్డి, లోకేశ్వర్‌రెడ్డి, రమణారెడ్డి, కిషోర్ కుమార్, నారాయణరెడ్డి, మల్లికార్జునరెడ్డి, శ్రీనివాసులు, శేఖర్ రెడ్డి, ఎంకామ్, సుబ్బరాయుడు, పుల్లారెడ్డి, పెడబల్లె ఓబుల్ రెడ్డి, లక్ష్మీ నారాయణరెడ్డి, లక్ష్మీరెడ్డి, చెన్నారెడ్డి, హరి, శివరామిరెడ్డి, విశ్వనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం కొనసాగాలంటే జగనన్నకు ఓటేద్దాం

కమలాపురం : వైఎస్సార్ సీపీ ఐదేళ్ల పాలనలో జగనన్న అందించిన సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్న ఫ్యాన్ గుర్తుకు ఓటేద్దాం అని ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి కుమార్తె డాక్టర్ రమ్యతారెడ్డి ప్రజలను కోరారు. బుధవారం కమలాపురం మండలంలోని రామచంద్రాపురం, కె.కొత్తపల్లె గ్రామాల్లో సర్పంచ్ నాగరత్నమ్మతో కలసి ఆమె ఇంటింటికి తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చంద్రబాబు చెప్పుకోవడానికి ప్రజలకు ఒక్క మంచి పథకమైనా ప్రవేశ పెట్టారా? అని ప్రశ్నించారు. అదే జగనన్న పేరు చెబితే అమ్మ ఒడి, చేయూత, ఆసరా, చేదోడు, విద్యా దీవెన, వసతి దీవెన లాంటి పథకాలెన్నో ఉన్నాయన్నారు. సంబటూరు ప్రసాద్‌రెడ్డి, ఉత్తమారెడ్డి, రాజుపాలెం సుబ్బారెడ్డి, సుమిత్రా రాజశేఖర్ రెడ్డి, పీవీ క్రిష్ణారెడ్డి, మునీంద్రారెడ్డి, జయ సుబ్బారెడ్డి, బాబు, ఎన్‌సీ పుల్లారెడ్డి, మారుజోళ్ల శ్రీనివాసరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, నిఖిల్‌రెడ్డి పాల్గొన్నారు.

చంద్రబాబుకు వలంటీర్లు బుద్ధి చెబుతారు

పులివెందుల టౌన్ : చంద్రబాబుకు వలంటీర్లు బుద్ధిచెప్పే రోజులు దగ్గరపడ్డాయని 26వ వార్డు కౌన్సిలర్ లక్ష్మీప్రసన్న పేర్కొన్నారు. బుధవారం ఆమె పులివెందులలో మీడియాతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లోని వలంటీర్ వ్యవస్థపై చంద్రబాబు ఎక్కడలేని ప్రేమను కురిపిస్తూ కూటమి అధికారంలోకి వస్తే గౌరవ వేతనాన్ని రూ.10వేలకు పెంచుతామంటూ కళ్లబొల్లి మాటలు మాట్లాడుతున్నారన్నారు. వలంటీర్ వ్యవస్థకు వ్యతిరేకంగా ఉన్న చంద్రబాబు యూటర్న్ తీసుకోవడంలో మతలబు ఏమిటో అర్థం కావడంలేదన్నారు. చంద్రబాబు నాయుడు ఇస్తున్న మోసపూరిత హామీలను రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని, జరుగబోయే ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడం, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలవడం తథ్యమని ఆమె పేర్కొన్నారు.

విందుకు హాజరు



విందుకు హాజరైన వైఎస్ మనోహర్‌రెడ్డి

పులివెందుల టౌన్ : పులివెందుల పట్టణంలోని వీజే ఫంక్షన్ హాల్‌లో వైఎస్సార్‌సీపీ యువజన నాయకుడు జశ్వంత్‌రెడ్డి ఉగాది పండుగ పార్నను పురష్కరించుకుని ఏర్పాటు చేసిన విందుకు మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, చైర్మెన్ వరప్రసాద్‌లు ముఖ్యఅతిధులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో నూరుభాషా దూదేకుల కార్పొరేషన్ చైర్మెన్ రసూల్, జేసీఎస్ ఇన్‌ఛార్జ్ చంద్రమౌళి, వైఎస్సార్‌సీపీ నాయకులు పద్మనాభరెడ్డి, మహిధర్, తదితరులు పాల్గొన్నారు.

అన్నిరంగాల్లో రాణించినప్పుడే గుర్తింపు

వేంపల్లె : విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించినప్పుడే మంచి గుర్తింపు లభిస్తుందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.సి యోగాంజనేయులు పేర్కొన్నారు. బుధవారం డిగ్రీ కళాశాలలో క్రికెట్ లీగ్ మ్యాచ్‌లో ఎంపికై న విద్యార్థి అహ్మద్‌కిజర్‌ను అభినందించారు. డిగ్రీ కళాశాలలో బిఏ ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థి హైదరాబాద్ క్రికెట్ లీగ్ మ్యాచ్‌కి ఎంపిక కావడం హర్షణీయమని ప్రిన్సిపల్ అన్నారు. అలాగే వ్యాయామ అధ్యాపకుడు బాలకొండ గంగాధర్ మాట్లాడుతూ మీడియం ఫాస్ట్ బౌలర్‌గా రాణించి మే నెలలో జరిగే హైదరాబాద్ లీగ్ మ్యాచ్‌ల్లో మైడెన్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ తేజేంద్ర, అధ్యాపకుడు మాధవరావు, తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ పుణ్యకార్యం



వల్లూరు: ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే రవీంద్రనాథరెడ్డి, ఆర్టీసీ చైర్మన్ మల్లికార్జునరెడ్డి

వల్లూరు : పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాసాలు పాటించే ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం పుణ్యకార్యమని ఎమ్మెల్యే పీ రవీంద్రనాథరెడ్డి, ఆర్టీసీ చైర్మన్ అబ్బిరెడ్డి మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. వైఎస్ఆర్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో వల్లూరులోని మసీదులో బుధవారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు మహబూబ్ బాషా, పేషిమామ్ షరాఫత్ అన్సారీ, కమిటీ ప్రెసిడెంట్ ఫయాజ్, కరీముల్లా, షా ఖాదరీ, జిలాన్ బాషా, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రామయ్య స్వామి తిరునాల

చింతకొమ్మదిన్నె : మండలంలోని బాలుపల్లె సమీపంలో వెలసిన కన్నీటి పల్లి రామయ్య స్వామి తిరునాల బుధవారం ఘనంగా జరిగింది. ప్రతి ఏటా ఉగాది మరుసటి రోజు సాగే ఈ తిరునాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఆలయ ధర్మకర్తలు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.

ఆలయ ఆవరణంలో ఉన్న రామయ్య స్వామితో పాటు నారాయణరెడ్డి, కంటిపాపులమ్మలకు భక్తుల ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని దర్శించుకునేందుకు వస్తున్న భక్తులకు దాతలు దారి పొడవునా అన్నదానంతో పాటు చల్లటి నీళ్లు, మజ్జిగను అందించారు.

రేపు ప్రముఖ వైద్య నిపుణులు రాక

పులివెందుల : పట్టణంలోని భాకరాపురంలో ఉన్న దినేష్ మెడికల్ సెంటర్(ఇసీ గంగిరెడ్డి ఆసుపత్రి)లో (రేపు) శుక్రవారం ప్రముఖ వైద్య నిపుణులు రానున్నట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. చెవి, ముక్కు, గొంతు వ్యాధుల శస్త్ర చికిత్స వైద్య నిపుణుల ఆధ్వర్యంలో చెవిలో చీము కారుట, చెవి నొప్పి, చెవిలో శబ్ధములు, చెవిలో కర్ణబేరికి రంధ్రం, చెవిటి మిషన్లు అమర్చడం, చెవిలో బలపాలు, పూసలు తీయుట, ముక్కు దూలం సరిచేయుట, అలర్జీ, సైనుసైటిస్, ముక్కులో రక్తం కారుటకు, ముక్కులో బలపాలు, పూసలు తీయుట, ముక్కులో గడ్డలకు, ఎండోస్కోపి సైనస్ సర్జరీ, గొంతులో గడ్డలకు శస్త్ర చికిత్స, స్వర పేటికలో లోపాలకు చికిత్స, గొంతులో ఇరుక్కుపోయిన చేప ముల్లులు, నాణేలు తీయుట, గొంతులో ఇన్ఫెక్షన్, మాటలు రానివారికి చికిత్స, తలనొప్పి, తల తిరుగుట చికిత్స, చెవి, ముక్కు, గొంతునకు సంబంధించిన అనేక సమస్యలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు.

ఈ అవకాశాన్ని పులివెందుల ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9963170177, 08568286189 నంబర్లలో సంప్రదించాలన్నారు.

వృద్ధులకు అన్నదానం



వృద్ధులకు బిర్యానీ ప్యాకెట్లను అందజేస్తున్న డీకే యువసేన నాయకులు

పులివెందుల రూరల్ : పట్టణంలోని కచేరి రోడ్డులో ఉన్న వీరనారాయణస్వామి అంధుల ఆశ్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు దంతలూరు కృష్ణ పుట్టినరోజు సందర్భంగా డీకె యువసేన ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. అనంతరం ఆశ్రమంలోని వృద్ధులకు బిర్యానీ ప్యాకెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో విష్ణువర్ధన్‌రెడ్డి, బాబా, హరి, పటాన్, తదితరులు పాల్గొన్నారు.

వేంపల్లెలో కేక్ కటింగ్

వేంపల్లె : వైఎస్సార్‌సీపీ నేత దంతలూరు కృష్ణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం ఎన్టీఆర్ సర్కిల్ ప్రాంతంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు దేవర్ల చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో అభిమానులు కేక్ కటింగ్ చేశారు. అనంతరం ఒకరినొకరు కేక్ తినిపించుకుని సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ భారతి, వార్డు సభ్యులు ముత్యాల ఆంజనేయులు, వైఎస్సార్‌సీపీ నాయకులు రామశేఖర్‌రెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, అశోక్, లోకేష్, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఈద్-ఉల్-ఫితర్‌కు సర్వ సిద్ధం



కమలాపురం ఈద్గాలో ఏర్పాట్లు

కమలాపురం : ముస్లిం సోదరులు ఈద్-ఉల్-ఫితర్ పండుగను గురువారం నిర్వహించుకోవాలని దర్గా-ఏ-గఫారియా, ఖాదరియా పీఠాధిపతి హజరత్ మహమ్మద్ ఫైజుల్ గఫార్ షా ఖాద్రి తెలిపారు. బుధవారం రాత్రితో రంజాన్ మాసం ముగిసిందని, షవ్వాల్ నెల మొదటి రోజును ఈద్-ఉల్-ఫితర్ పండుగ గా నిర్వహించు కోవాలని ఆయన తెలిపారు.

ఈద్గాలో ఏర్పాట్లు సిద్ధం

కమలాపురంలోని ఈద్గాలో ఈద్ నమాజ్ ఆచరించడానికి నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు. 10 నిమిషాల ముందే ముస్లింలు ఈద్గా చేరుకోవాలని ప్రభుత్వ ఖాజీ నాసీర్ హుసేనీ తెలిపారు.

పండుగ నమాజ్ వేళలు

దర్గా మసీద్-10.00గం, మసీద్-ఏ-మదీన మర్కజ్ 8.30, మసీద్-ఏ-ఇబ్రహీం- 9.00, మసీద్-ఏ-అబూబకర్ సిద్ధిఖ్- 8.00, మసీద్-ఏ-అక్సా-8.45, మసీద్-ఏ-మహ్మదీయ- 8.00, మసీద్-ఏ-ఖాదరియా- 8.30.

నేడు చెన్నూరు కిల్లా మసీదులో ప్రార్థనలు

చెన్నూరు : బుధవారం నెలవంక దర్శనంతో ముస్లింలు ఉపవాస దీక్షలకు ముగింపు పలికారు. అలాగే ప్రతిరోజు నిర్వహిస్తున్న తరావీ ప్రార్థనలు కూడా ముగించారు. చెన్నూరు మెయిన్ రోడ్ లో ఉన్న ఖిల్లా మసీదులో గురువారం రంజాన్ ప్రార్థనల నిర్వహణకు ఏర్పాట్లు చేశారు.

జ్యోతుల్లో పాల్గొన్న ఎంపీ

సింహాద్రిపురం:మండలంలోని చవ్వారిపల్లె గ్రామంలో బుధవారం జ్యోతుల కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి పాల్గొని చౌడేశ్వరి అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఆలయం నిర్మించి 41రోజులు పూర్తయినందున ఈ కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ ఎన్నికల పరిశీలకులు గండ్లూరి వీరశివారెడ్డి, మండల అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రార్థనలకు ముందే జకాత్ చెల్లించాలి

జమ్మలమడుగు: ధనవంతులు తమ ఆదాయం నుంచి తీసిన జకాత్‌ను ప్రార్థనలకు వెళ్లే ముందే నిరుపేదలకు పంపిణీ చేయాలని ఆస్థానయే గౌసియా, ఆస్థానయే కమాలియా పీఠాధిపతులు సయ్యద్‌షా గౌస్‌పీరాఖాద్రీ, సయ్యద్‌షా సాదిక్‌పాషా ఖాద్రీలు పేర్కొన్నారు. బుధవారం ఈద్గాల వద్ద ఏర్పాట్లను పరిశీలించారు.అనంతరం వారు మాట్లాడుతూ ఒక్కో జకాత్ వందరూపాయల వంతున ఒకరికి మాత్రమే దానం చేయాలని, ఇద్దరికి, ముగ్గురికి పంచడం వల్ల ప్రయోజనం ఉండదని సూచించారు.